CCPS An AIChE Technology Alliance
Center for Chemical Process Safety
www.aiche.org/ccps

Process Safety Beacon
10 YEAR ANNIVERSARY
http://www.aiche.org/CCPS/Publications/Beacon/index.aspx
Messages for Manufacturing Personnel

This issue sponsored by
ioMosaic
www.iomosaic.com

# మీ కర్మాగారంలో గుర్తులు మరియు లేబుల్స్ (పేర్లు) తికమక పెట్టేలా ఉన్నాయా?

మార్చి 2013

ఈ కుడిప్రక్క చిత్రం నవంబరు 2012 సంబంధించిన – తప్పులను గుర్తించండి. అనే బీకాన్ శీర్షికలలోనిది. చిత్రంలోని పంపులన్నీ ఒకేలా ఉన్నాయి. ఈ సమూహంలో గల ఒక పంపును మెకానికల్‌గా బాగుచేయాలంటే మీరు ఎలా గుర్తిస్తారు. మీరు రిపేరు చేసే పంపు సరైనదని ఎలా గుర్తుపడతారు.

సరియైన లేబుల్స్‌ను అతికించకపోతే – పెద్ద భద్రతా సమస్యలు తలెత్తుతాయి. ఖచ్చితమైన అర్థాన్ని ఇవ్వలేని లేబుల్స్ వలన మరింత ప్రమాదం. కొన్ని ఉత్పత్తి కర్మాగారంలో గల తికమకలకు గురిచేసే గుర్తులను క్రింద ఉదహరించటం జరిగింది. మీ కర్మాగారంలో ఇటువంటి తికమక లేబుల్స్ ఏమైనా ఉన్నాయా.









ప్రక్క చిత్రంలో ఒకే రకమైన లేబుల్స్ అతికించడం వల్ల స్టోరేజ్ ట్యాంక్‌లోకి పంపకూడని పదార్థాన్ని పంపడం జరిగింది. అందువల్ల రసాయనిక చర్య జరిగి విషవాయువులు వెలువడి 6 గురికి గాయాలైనాయి. ఏప్రిల్ 2012 బీకాన్ చూడండి.







## మీరు ఏమి చేయాలి?

- లేబుల్స్ సక్రమంగా లేని యంత్ర భాగాలను గుర్తించండి లేదా లేబుల్స్ చెరిగిపోయినా, సరిగ్గా చదవలేకపోయినా గుర్తించండి వెంటనే కొత్త లేబుల్స్‌ను అంటించండి, లేదా అధికారులకు తెలియజేసి వెంటనే కొత్త లేబుల్స్ అంటించేలా చర్యలు తీసుకోండి.
- తికమక కలిగించే లేబుల్స్‌ను – గుర్తులను, ఉదాహరణకు ప్రక్క చిత్రంలో చూపిన విధంగా ఉంటే గుర్తించి వెంటనే వాటిని సరిచేయండి / మార్చండి.
- మీ కర్మాగారంలో ఉపయోగించే లేబుల్స్, మరియు గుర్తులు – ఆపరేటింగ్ ప్రొసీజర్స్‌ను, నిర్వహణ పద్ధతులకు, అత్యవసర పరిస్థితిలో తీసుకునే పద్ధతులకు, ఇతర కర్మాగారపు డాక్యుమెంట్లకు సరిపోయేలా చర్యలు తీసుకోండి.
- లేబుల్స్‌ను నవీకరణం లేదా కొత్తగా చేసేటప్పుడు – చేతివ్రాతలను వాడకండి / తాత్కాలిక లేబుల్స్‌ను చేతితో వ్రాయకండి. ఏదైనా లేబుల్‌ను మార్చాలంటే సరియైన పద్ధతిని పాటించండి, మార్పు గురించి అందరికి తెలిపే లాగా సమీక్షను నిర్వహించండి.
- కర్మాగారములో యంత్రములపై నమోదు చేసే పేర్లను, రసాయనిక నామాలను నిర్దిష్టంగా వాడండి. ఉదాహరణకు ఎమ్.ఎమ్.ఏ అంటే "మిథైల్ మెథాక్రిలేట్" అని ఒక కర్మాగారములో "మోనోమిథైల్ అమైన్" అని వేరొక కర్మాగాములో తేడావస్తుంది. అంటే ఎల్లప్పుడూ సరైన రసాయనిక నామాలను ఆ రసాయనాలను గుర్తించడానికి వాడండి. మీ కర్మాగాములోని వారందరికీ ఆ రసాయనాల యొక్క లెబుల్స్‌పై అవగాహనను పెంపొందించండి.










**భద్రతకై సరియైన లెబుల్స్‌ను / గుర్తులను వాడటంవల్ల భద్రత**

AIChE © 2013. All rights reserved. Reproduction for non-commercial, educational purposes is encouraged. However, reproduction for the purpose of resale by anyone other than CCPS is strictly prohibited. Contact us at ccps_beacon@aiche.org or 646-495-1371.

The Beacon is usually available in Arabic, Afrikaans, Chinese, Danish, Dutch, English, French, German, Greek, Gujarati, Hebrew, Hungarian, Italian, Japanese, Korean, Malay, Marathi, Norwegian, Persian, Polish, Portuguese, Romanian, Russian, Spanish, Swedish, Telugu, Thai, Turkish, and Vietnamese.